నవభూమి
జిల్లా అనుబంధం
26 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:10
www.epaper.navabhoomi.in

## శివరాత్రికి పటిష్ట

# బందోబస్తు



**బాపట్ల - నవభూమి:** మహాశివరాత్రి పండుగను ఆలయ పరిసర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. మంగళవారం ఎస్పీ చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో సోపిరాల గ్రామంలోని శ్రీ రామ కోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయలను సందర్శించారు. బుధవారం శివరాత్రి పండుగ సందర్భంగా తీసుకుంటున్న భద్రత పరమైన ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. క్యూ లైన్ల నిర్వహణ, బారిగెట్స్ ఏర్పాట్లను, భక్తులు దేవాలయాలలోకి ప్రవేశించు, బయటకి వచ్చు మార్గాలను పరిశీలించారు. డెకరేషన్ లైటింగ్ ఏర్పాటు చేసే ప్రదేశాలలో, విద్యుత్ ప్రభల కరెంట్ వైర్ల వద్దకు భక్తులు, పిల్లలు వెళ్లకుండా తగిన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు ఇతర అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సాధారణ దుస్తులలో కూడా పోలీస్ సిబ్బందిని నియమించాలలని ఆదేశించారు. రైల్వే ట్రాక్ ఇరువైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులకు తెలిపారు. విద్యుత్ ప్రభల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానిక పోలీస్ అధికారులు ఎండోమెంట్ (ఆలయ సిబ్బంది), ప్రాథమిక ఆరోగ్య, అగ్నిమాపక విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శివాలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో సోపిరాల గ్రామంలోని శ్రీ రామ కోటేశ్వర స్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దేవాలయలకు మహా శివరాత్రి సందర్భంగా సుమారు 80,000 మంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామన్నారు. దానికి అనుగుణంగా చీరాల డిఎస్పీ మోయిన్ ఆధ్వర్యంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 130 మంది పోలీసులను బందోబస్తు విధులకు వినియోగిస్తున్నమన్నారు. వీరిలో ఒక ట్రైనీ డిఎస్పీ, ముగ్గురు సీఐలు, 9 మంది ఎస్ఐలు ఉన్నారన్నారు. ఆలయాల పరిసర ప్రాంతాలలో 30 సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని, రెండు డ్రోన్లను కూడా వినియోగించుకోనున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామని, వాహనాల పార్కింగ్ కి అనువైన ప్రదేశాలను ఏర్పాటు చేశామన్నారు. అమర్తలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవాడ గ్రామంలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి దర్శనానికి సుమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేస్తున్నామని, రేపల్లె డిఎస్పీ శ్రీనివాసరావు సారధ్యంలో ముగ్గురు సిఐ లు, ఆరుగురు ఎసై లతో కలిపి సుమారు 100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. గోవాడ గ్రామంలో ఆలయ పరిసర ప్రాంతాలలో 50 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు సూచనలు, హెచ్చరికలు, ఆదేశాలు జారీచేసేందుకు ప్రతి చోట పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ప్రశాంత వాతావరణంలో మహా శివరాత్రి ఉత్సవాలు జరిగేవిధంగా భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. తిరునాళ్ళ సందర్భంగా నిర్వహించుకొనే కళాప్రదర్శనలు, నాటకాలలో అస్లీల నృత్య ప్రదర్శనలు చేస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ మోయిన్, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సిఐ రమణయ్య, చిన్నగంజాం ఎస్.ఐ రమేష్ దేవాలయ కమిటీ ఛైర్మెన్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాటుసారా రహితంగా 'అనంత' జిల్లాను తయారు చేయాలి



### వైసీపీ హయాంతో పోల్చితే 60 శాతం

# తగ్గిన విద్యుత్ కొనుగోళ్లు

- దీర్ఘకాలిక ప్రణాళికలతో మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్
- జగన్‌తుగ్లక్ చర్యలతో విద్యుత్ రంగం సర్వ నాశనం
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి, ఫిబ్రవరి 25 (నవభూమి)** వైసీపీ ప్రభుత్వంతో పోల్చితే విద్యుత్ కొనుగోళ్లను 60 శాతం మేర తగ్గించినట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ కొనుగోళ్లు, పంపిణీపై అధికారులతో మంత్రి గొట్టిపాటి సచివాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్ రంగానికి సంబంధించి అనేక అంశాలపై మంత్రి చర్చించారు. జగన్ తుగ్లక్ చర్యలతో సంక్షోభంలో కూరుకుపోయిన విద్యుత్ రంగాన్ని గట్టెక్కించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై ఉన్నతాధికారులకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డిమాండ్ కు తగ్గ ఉత్పత్తి తో విద్యుత్ కొనుగోళ్ల భారాన్ని 60 శాతానికి తగ్గించినట్లు వివరించారు. ఇటీవల రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసిన జెన్ కో సంస్థ ఉన్నతాధికారులను మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ తోనే సంక్షోభంలో ఉన్న రాష్ట్ర విద్యుత్ రంగాన్ని అతి కొద్ది నెలల్లోనే పూర్వ వైభవం దిశగా తీసుకెళ్లామన్నారు. దీర్ఘ కాలిక ప్రణాళికలతోనే ఆంధ్రప్రదేశ్ ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలుపుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే వేసవి విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశ్రామిక, గృహ అవసరాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు ప్రణాళికతో ముందు కెళ్లాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు సూచించారు. ప్రతి సంవత్సరం సుమారు 6 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందని దీనికి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. వైసీపీ ప్రభుత్వ చర్యలకు భిన్నంగా వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలన్నారు. పునరుత్పాదక విద్యుత్ కూడా అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి పై మరింత దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ట్రాన్స్ కో జేఎండీ కీర్తి చేకూరి, జాయింట్ సెక్రటరీ కుమార్ రెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.


# అతి తక్కువ ధరతో నాణ్యమైన ప్లాస్టిక్ రహిత గ్లాసులు సరఫరా

### పల్లెర్లమూడిలో తేజస్వి కంపెనీ ప్లాస్టిక్ రహిత గ్లాసులు అత్యుత్తమ నాణ్యత తక్కువ ధరకే అందరికీ సరఫరా తేజస్విని గ్లాసులు కంపెనీ అధినేత చిలుకూరి అనూర్ భాషా. హైమావతి










**నూజివీడు-నవభూమి:** వివాహ శుభకార్యాలతో పాటు అన్ని శుభకార్యాలకు నూజివీడు మండల నియోజకవర్గ పరిధిలోని పల్లెర్ల మూడి గ్రామం లో అత్యంత నాణ్యమైన ప్లాస్టిక్ రహిత పర్యావరణ పరిరక్షణకు కాగిత గ్లాసులను తక్కువ ధరకే అందిస్తున్నామని తేజస్వి గ్లాసుల సరఫరా సంస్థ అధినేత చిలుకూరి అనూర్ భాషా. హైమావతి అన్నారు. నూజివీడు మండలంలోని పల్లెర్ల మూడి గ్రామంలో తేజస్విని గ్లాసుల కంపెనీలో లో వారు మాట్లాడుతూ అన్ని ఫంక్షన్లకు శుభకార్యాలకు అతి తక్కువ ధరకే నాణ్యమైన ప్లాస్టిక్ రహిత గ్లాసులను సరఫరా చేస్తామని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని అన్నారు.

# అప్పారావు పాలెం గ్రామానికి రోడ్డు మార్గం పనులు

### హరిజన క్రైస్తవ కోపరేటివ్ ఫిషర్ సొసైటీ ఆధ్వర్యంలో రోడ్డు మార్జిన్ పనులు

**దెందులూరు ఫిబ్రవరి 25** దెందులూరు గ్రామపంచాయతీ పరిధిలోని అప్పారావు పాలెం గ్రామానికి వెళ్లే రహదారికి రోడ్డు కు ఇరువైపులా మార్జిన్ లేకపోవడంతో దెందులూరు హరిజన క్రైస్తవ కోపరేటివ్ ఫిషరీస్ సొసైటీ చైర్మన్ తోట డేవిడ్. బోర్డు సభ్యులు నేతలు ఏసు రైతు కామిరెడ్డి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో అప్పారావ్ పాలెం బస్టాండ్ వద్ద నుండి గ్రామం లోపల వరకు రోడ్డు ఇరువైపులా రోడ్డు మార్జిన్ పనులను దగ్గరుండి ఫిషర్ మాన్ సొసైటీ అధ్యక్షులు తోట డేవిడ్ పనులు పర్యవేక్షించారు



### నేటి నుండి మార్చి 2వ తేదీ వరకు చల్లచింతలపూడి

# శ్రీ మేధా దక్షిణామూర్తి ఉత్సవాలు

- ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలు
- చిన్న కాశీగా పేరుపొందిన చల్ల చింతలపూడి శివాలయం వద్ద శివరాత్రి ఉత్సవాలు








**దెందులూరు ఫిబ్రవరి 25నవభూమి** జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన దెందులూరు మండలంలోని అత్యంత పురాతనమైన దక్షిణ చిన్న కాశీగా పేరుపొందిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని వెలసిన శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను ఈనెల 26వ తేదీ నుండి వచ్చేనెల ఫిబ్రవరి 2వ తేదీ వరకు అంగరంగ వైభవంగా సంప్రదాయబద్ధంగా కన్నుల పండుగ నిర్వహిస్తున్నామని చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. 26వ తేదీన తెల్లవారుజామున పంచామృతాలతో శివునికి అభిషేకం చేసి ఏకాదశి సందర్భంగా రుద్రాభిషేకాలు రుద్ర హోమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభిస్తామని ఆరోజు ఆదివారం విజయ భారతి నాట్యమండలి వారిచే అల్లూరి సీతారామరాజు నాటక ప్రదర్శన ఉంటుందన్నారు .అనంతరం 27వ తేదీన స్వర్ణ సుధా ఆర్కెస్ట్రా భీమవరం వారిచే సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 28వ తేదీన సూర్య ఆర్గనైజర్ ఆధ్వర్యంలో డ్యాన్స్ బేబీ డ్యాన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు . మార్చి 1 వ తేదీన తణుకు సూర్య బాయ్స్ వారిచే డాన్స్ ఈవెంట్ నిర్వహిస్తున్నామని మార్చి 2వ తేదీన ఏలూరు వారిచే సుప్రీమ్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్ నైట్ నిర్వహిస్తూ అదే రోజు స్వామి వారి ఆలయ సమీపంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చల్ల చింతలపూడి శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలకు అందరి సహాయ సహకారాలు అవసరమని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రారంభిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వేలాదిమంది శ్రీ మేధా దక్షిణామూర్తిని దర్శించుకోనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని చల్ల చింతలపూడి శివాలయ కమిటీ సభ్యులు తెలిపారు

### నాటుసారా రహితంగా

# "అనంత" జిల్లాను తయారు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 25 నవభూమి** అనంతపురం జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నవోదయం 2.0 పై జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని, క్షేత్రస్థాయిలో అధికారులంతా ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలన్నారు. అనంతపురం జిల్లా కర్ణాటక ప్రాంతానికి అంతర్రాష్ట్ర సరిహద్దు కలిగిన జిల్లా అని, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరింత పదును పెట్టి పక్కాగా పనిచేయాలని ఆదేశించారు. నవోదయం 2.0పై డివిజన్, గ్రామస్థాయి సమావేశాలను వచ్చే నెల రోజుల్లోపు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలలో అవగాహన పెంచాలన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఐడి మద్యం పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించగా, ఏ కేటగిరీలో 24 గ్రామాలను, బి కేటగిరిలో 44 గ్రామాలను, సి కేటగిరిలో 36 గ్రామాలను గుర్తించడం జరిగిందని, ఆయా గ్రామాల్లో నాటుసారాను నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. నాటుసారా నిర్మూలనపై క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగాలని, సమావేశాలను జాగ్రత్తగా నిర్వహించాలని, సమస్యాత్మక సమావేశాలకు ఎస్హెచ్ఓలు హాజరు కావాలన్నారు. గుర్తించిన ఏ, బీ, సీ కేటగిరీల గ్రామాలపై దృష్టి పెట్టాలని, జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆదేశించారు. గతంలో గతంలో నాటుసారా తయారు చేసే వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీపై డ్రోన్ ల ద్వారా తనిఖీలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో నాటుసారా నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.అనంతరం నవోదయం 2.0 పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునుస్వామి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.రామ్మోహన్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్, డివిఈఓ వెంకటరమణ నాయక్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బలివేలో పారిశుద్ధ్య పర్యవేక్షణ పనులు





**దెందులూరు ఫిబ్రవరి 25** ఉమ్మడి కృష్ణ పశ్చిమగోదావరి జిల్లాలో మధ్యలో ఉన్న ముసునూరు మండలం అలివే గ్రామంలోని భలేరామల లింగేశ్వర స్వామి వారి ఉత్సవాలు బుధవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా పారిశుధ్య పర్యవేక్షణ అధికారి కృష్ణంరాజు. పెదవేగి మండలం ఎంపీడీవో ఈవోపీఆర్డి నడిపల్లి గ్రామ సర్పంచ్ మేక అప్పాయమ్మలు ఉత్సవాల వద్ద పారిశుధ్య పర్యవేక్షణ పనులను పరిశీలించారు. ఉత్సవాలు విజయవంతం అవ్వడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది

## శివరాత్రి సందర్భంగా గాలయగూడెంలో 5000 మందికి ప్రసాదం పంపిణీ




**దెందులూరు.ఫిబ్రవరి 25** జిల్లాలోని పేరుపొందిన దెందులూరు మండలం గాలాయిగూడెంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఉన్న శ్రీ నాగ భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు 5000 మందికి అమ్మవారి ప్రసాదం అందించే విధంగా చర్యలు తీసుకున్నామని శ్రీ గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.గాలాయగూడెం శివరాత్రి సందర్భంగా ఐదువేల మంది భక్తులకు ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేసిన శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి ఆలయ కమిటీ తెలిపింది

## మోద కొండమ్మ తీర్థ మహెూత్సవ గోడపత్రిక ఆవిష్కరణ

**మాడుగుల ఫిబ్రవరి 25 నవభూమి** : మండలం లోని ఘాటీ రోడ్డు జంక్షన్ లో వేంచేసియున్న శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పాదములు తీర్థ మహెూత్సవ గోడ పత్రికను మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణం లో ఆలయ కమిటీ ప్రతినిధులు విడుదల చేశారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మోద కొండమ్మ అమ్మవారి పాదాలను దర్శించుకొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో వర్తక సంఘం , ఆటో యూనియన్ సభ్యులు కోట్ని సత్తిబాబు , పుట్టా బలరాం , పెచ్చేటి కొండలరావు , పెచ్చేటి నాని , వై.సంతోష్ , దంగేటి వాసు , కోట్ని చిన్నా , తలారి చిన్న ,పుట్టా వెంకటరావు , టీ. వెంకటసూరి , ఎస్.కృష్ణ పాల్గొన్నారు.



### సవ్యంగా సాగని

# సచివాలయం వ్యవస్థ

- ◆ ఎప్పుడు విధులకు వస్తారో తెలియని పరిస్థితి ◆ వచ్చినా సెల్ ఫోన్‌తోనే కాలక్షేపం చేస్తున్న వైనం
- ◆ రైతులపై దురుసుగా ప్రవర్తిస్తున్న కొంత మంది రెవిన్యూ అధికారులు ◆ కొరవడిన పర్యవేక్షణ



**కాశినాయన ఫిబ్రవరి 25 (నవభూమి)** గత వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 2019 సంవత్సరం అక్టోబర్ 2 నుంచి గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారు . వై ఎస్ ఆర్ సి పి ప్రభుత్వ హయంలో ప్రత్యక్ష నగదు బదలీ పథకాలతో పాటు సంక్షేమ పథకాలు అమలులో గ్రామ వార్డు సచివాలయలు కీలక పాత్ర పోషించాయి . గ్రామ స్థాయిలో ప్రజలకు అన్ని శాఖల ద్వారా సేవలు అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన సచివాలయం వ్యవస్థ నేడు సవ్యంగా సాగటం లేదన్న విమర్శలు ఉన్నాయి . సిబ్బందిపై ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి , గ్రామాల నుంచి మండలాలకు , జిల్లాలకు , వెళ్ళి అధికారుల చుట్టు ప్రదక్షిణ చేయకుండా ప్రజలు ముంగిటనే వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు ఈ సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు ఆ సేవలు అందించడంలో కొంత మంది అధికారుల నిర్లక్ష్య ధోరణి , దురుసు ప్రవర్తన ఇంకా అలాగే ఉన్నదని శ్రీ అవధూత కాశి నాయన మండల లోని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .గత ఎన్నికలలో వై ఏస్ ఆర్ పార్టీ ఓటమికి ప్రధాన కారణాలలో సచివాలయం వ్యవస్థ కూడా ఒకటనే అభిప్రాయాన్ని ఆ పార్టీ నాయకులు తెలియచేయడం గమనార్హం . గ్రామాలలోనూ పట్టణాలలో వున్న సచివాలయం లల్లో కూడా సిబ్బంది తీరు ఏ మాత్రం భాగాలేదన్న విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి . సచివాలయంలోకి సచివాలయం సిబ్బంది ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్ళిపోతారాన్నది ఎవరికి తెలియని పరిస్థితి. ప్రతి సచివాలయం లో గ్రామీణ ప్రాంతంలోని 11 మంది , పట్టణ లాల్లో వార్డు సచివాలయంలో 14 సిబ్బంది ఉంటున్నారు .ప్రతి రోజు ముగ్గురు లేదా నలుగురు మాత్రమే కనిపిస్తుంటారు . మిగిలిన వారు ఎక్కడికి వెళతారో ఏ విధులు నిర్వర్తిస్తున్నారాన్నది , ఎవరికి తెలియని ప్రశ్నగా మారింది . ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాల్సింది ఈ సచివాలయంలో నే అయ్యితే సచివాలయం సిబ్బంది ఎవరు పట్టించుకోకుండా వ్యవహరించడంతో గ్రామాల్లోని ప్రజలు మళ్ళీ మండల కేంద్రాలకు లేదా రాజకీయ నాయకులను ఆశ్రయించవాల్సి వస్తుందనీ మండల ప్రజలు తెలియ చేస్తున్నారు.వచ్చినా సెల్ ఫోన్ తో కాలక్షేపం చేస్తున్న వైనం కొంత మంది సిబ్బంది వచ్చినా అప్పుడపుడు వారు సెల్ ఫోన్ తో నే మాట్లాడుకోవడం , వాట్సాప్ లో ఛాటింగ్ చేయడం తప్ప ఏమీ చేయడం లేదని కొందరు రైతులు తెలియ చేస్తున్నారు . సచివాలయం వ్యవస్థ సక్రమంగా పని చేస్తే నిజంగా గ్రామాలలో నీ ప్రజలకు సత్వరమే సమస్యలు పరిష్కారం కాగా ప్రభుత్వ పథకాలు కూడా అర్హులైన వారికి అందించేందుకు అవకాశం ఉంటుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు . సచివాలయ సిబ్బంది ఉన్నపటికీ తమకు ఏ మాత్రం పని బారం తగ్గడం లేదని మండల కార్యాలయ సిబ్బంది తెలియ చేస్తున్నారు . కూటమి ప్రభుత్వం ఈ సచివాలయ వ్యవస్థను పటిష్టం చేసేచర్యలు చేపడితే నే ఆ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశం నెరవేరుతుందని లేని పక్షంలో ప్రభుత్వానికి భారమే కానీ ప్రయోజనం ఉండదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతున్నది: రైతులపై దురుసు గా ప్రవర్తిస్తున్న కొంత మంది రెవిన్యూ అధికారులు మండలంలో 19 గ్రామ పంచాయతీలు , దాదాపు 37 గ్రామాలు వరకు ఉన్నాయి. నిత్యం ఏదో ఒక పని ఆయ గ్రామ ప్రజలు , రైతులు , గ్రామ సచివాలయలకు వస్తుంటారు. పంచాయితీ కార్యాలయం లోకి రెవిన్యూ అధికారులు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి , మరికొంత మంది వచ్చినా బయోమెట్రిక్ వేసేది తిరిగి వెళ్లిపోతున్నారు. కొంత మంది రైతులు , ప్రజలు ,విద్యార్థులు , తలసరి ఆదాయం , కుల ధ్రువీకరణ పత్రాలు , జనన ధ్రువీకరణ పత్రలు , భూమి ఆధార్ లింకు , కోసం వివిధ రకాల ధృవీకరణ పత్రాలు కోసం స్థానిక రెవిన్యూ అధికారులు ( %ఎ =ా%) లను సంప్రదిస్తే ఫోన్ లు కూడా లిఫ్ట్ చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఒక వేళ బైక్ లోను వెళ్తుంటే ఫోన్ లిఫ్ట్ చేయలేదు అనుకోవచ్చు కాని తరువాత అయిన ఫోన్ చెయ్యాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉంటుంది .కానీ కొంత మంది ఫోన్ లిఫ్ట్ చేసిన నేను అక్కడ ఉన్నాను అక్కడికి రా అనే సమాధానాలు చెబుతున్నారు. మరికొంత మంది మరొక అడుగు ముందుకు వేసి సంబంధిత భాదితుల నుంచి వినతులను తీసుకొని కూడా నీవు ఎప్పుడు ఇచ్చావు నీవు ఎవరు అనే మాటలు చెబుతు నీవు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అనే వంకర మాటలు చెబుతున్నారు. నన్ను అడిగి కుల ధృవీకరణ పత్రాలు , ఆదాయ పత్రాలు కానీ హౌసింగ్ కొరకు ( లాండ్ పోసిషన్) ఏ పత్రం కావాలన్న ముందు తనను సంప్రదించి తరువాతే సచివాలయం లో ధరకాస్తులు చేసుకోండి అనే నిబంధనలు పెట్టి హుకుం జారీచేయడం జరిగింది . లేకుంటే( రిజక్ట్ ) చేస్తున్నారు , కొంత మంది దరఖాస్తులు అన్ని సవ్యంగా ఉన్న , గడువు కాలం తీరుతుంది అనే సమయంలో అధికారులు స్పందిస్తున్నారు. అనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి . కుల ధృవీకరణ , ఆదాయ ధృవీకరణ పత్రాలు సకాలంలో అందడం లేదు నని . ఇప్పటికైనా జిల్లా రెవిన్యూ అధికారులు కాశినాయన రెవిన్యూ కార్యాలయం పై దృష్టి పెట్టాలని మండలంలో ప్రజలు , రైతులు, విద్యార్థులు కోరుతున్నారు. : కొరవడిన పర్యవేక్షణ గ్రామ పంచాయితి సచివాలయల్లో ఉద్యోగులు ఎప్పుడు విధులకు వస్తున్నారు వెళ్తున్నారు .వారి పని తీరుపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఉద్యోగులు సమయపాలన పాటించకుండా ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారు. బయోమెట్రిక్ పెట్టినపటికి ఉద్యోగులు మాత్రం నిర్లక్ష్యంగా విధులకు నిర్వహిస్తున్నారు.



## కంది పంటకు నిప్పు పెట్టి కాల్చేసిన గుర్తు తెలియని దుండగులు

**కోసిగి ఫిబ్రవరి 25 (నవభూమి)** కోసిగిమండలం పరిధిలోని కామలదొడ్డి గ్రామంలో గ్రామానికి చెందిన సుదర్శన్ అనే రైతుకు సంబంధించిన 2ఎకరాల కంది పంటకు కొంతమంది గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టి కాల్చివేయడంతో రైతు సుదర్శనకు 2 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు. గత 20 రోజుల క్రితం చేతికి వచ్చిన కంది పంటను కోత కోసి నూర్పిడి కోసం పొలంలోనే ఒక దగ్గర కుప్పగా వేయడం జరిగింది .ఇంకా రెండు మూడు రోజుల్లో కంది పంటను మిషన్ తో నూర్పిడి చేయవలసి ఉండగా అంతలోపే దుండగులు నిప్పు పెట్టికాల్చివేసినట్లు కన్నీటి పర్యంతరం అయ్యారు .అప్పులు చేసి పంటలు పండిస్తే దుండగులు నిప్పు పెట్టి పంటను బూడిద చేసినట్లు తెలిపారు. పంట మొత్తం ఖాళీ బూడిద అయిపోవడంతో ఆరైతు భాద వర్ణతీతం. సోమవారంనాడు మధ్యాహ్నం పట్టపగలే పొలంలో కంది పంటకు నిప్పు పెట్టినట్లు తెలియడంతో బాధిత రైతు పొలం దగ్గరకు చేరుకునే లోపే మొత్తం కంది పంట కాలి బూడిదై పోయినట్లు రైతు సుదర్శన్ తెలిపారు.ఈ మేరకు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తొన్నారు.కాగా చేతికొచ్చిన పంట కాలి బూడిద కావడంతో ఆర్థికంగా చాలా నష్టపోయినట్లు ,ప్రభుత్వం



ఆదుకోవాలని కోరారు.

# ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలి

## సెక్యూరిటీ లాక్ బుక్‌లు అందరికీ అర్థమయ్యేలా నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

## ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అనంతపురం, ఫిబ్రవరి 25 : నవభూమి** ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద సెక్యూరిటీ లాక్ బుక్ లు అందరికీ అర్థమయ్యేలా నమోదు చేయాలన్నారు. లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఏఎస్ఐని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదవాలి

## ఎం పి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం ఫిబ్రవరి 25 నవభూమి** అనంతపురం నగరం లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నందు అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా వెనకబడినటువంటి, పేద విద్యార్థులకు పదో తరగతిలో మంచి ప్రగతి సాధించాలని, విద్యార్థులకు పరీక్షల్లో ఉపయోగపడు క్వాలిటీ జామెంట్రీ బాక్స్ 55 మంది విద్యార్థులకు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు 40 మంది విద్యార్థులకు క్వాలిటీ పరీక్షల అట్టలను ఎం పీ చేతుల మీదుగా అంద జేశారు. ఎం పీ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత హోదా లో విజయం సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ పాఠశాల పిల్లల అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ పందు కింద కంప్యూటర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని ఎంపీ తెలియజేశారు.



## పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సైబర్ సెక్యూరిటీ" పై

# అవగాహనా వర్క్‌షాప్



**అనంతపురం, ఫిబ్రవరి 25 నవభూమి** పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం లో ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో "ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్ సైబర్ సెక్యూరిటీ" అనే అంశంపై ఒక రోజు అవగాహనా వర్క్‌షాప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డా. సి. శోభ బిందు, ప్రొఫెసర్ %ఉ% డైరెక్టర్, ఫ్యూచర్ స్కిల్ డెవలప్మెంట్ %ఉ% ఇన్క్యుబేషన్ సెంటర్, కంప్యూటర్ సైన్స్ విభాగం, జేఎన్టీయూ అనంతపురం, ముఖ్య వక్తగా హాజరై వివరణాత్మకమైన శిక్షణ ఇచ్చారు. ఈ వర్క్‌షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, ఎంసీఏ విభాగాధిపతి చంద్ర కాంత్, పీవీకెకే ఐటీ ఐపీఆర్ కోఆర్డినేటర్ డా. చెన్నకేశవులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. (ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్) ప్రాముఖ్యత ఈ వర్క్‌షాప్‌లో ఐ పీ ఆర్ అంటే ఏమిటి? ఎందుకు అవసరం? అనే అంశాలపై డా. సి. శోభ బిందు ప్రాముఖ్యతను వివరించారు. పేటెంట్‌లు, ట్రేడ్‌మార్క్‌లు, కాపీరైట్, డిజైన్ హక్కులు వంటి మేధో సంపత్తి హక్కుల గురించి వివరించి, ఒక వ్యక్తి లేదా సంస్థ అభివృద్ధి చేసిన ఆవిష్కరణలు, సాంకేతికత, సాఫ్ట్‌వేర్‌లు, పరిశోధనలు, డిజైన్లు, కళా రచనలు, ప్రకటనలు వంటి అంశాలను చట్టపరంగా ఎలా రక్షించుకోవచ్చు? అనే దానిపై స్పష్టతనిచ్చారు. సైబర్ సెక్యూరిటీ ప్రాముఖ్యత..సమాజంలో డిజిటల్ విప్లవం విస్తరించడంతో, సైబర్ భద్రత అత్యంత కీలకంగా మారింది. ఈ వర్క్‌షాప్‌లో సైబర్ నేరాలు, ఫిషింగ్, హ్యాకింగ్, రాన్సమ్‌వేర్ దాడులు, డేటా లీకేజీ, సోషల్ మీడియా మోసాలు లాంటి ముప్పుల గురించి చర్చించారు. వ్యక్తిగత డేటా రక్షణ, బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించడం, సురక్షితమైన ఇంటర్నెట్ వాడకం, ఫైర్‌వాల్‌లు, ఎంటీ-వైరస్ సాఫ్ట్‌వేర్‌ల వినియోగం వంటి అంశాలపై అవగాహనకల్పించారు. విద్యార్థులకు ప్రయోజనం ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు స్వంత ఆవిష్కరణలను చట్టపరంగా ఎలా రక్షించుకోవాలి? సైబర్ నేరాల నుండి ఎలా రక్షించుకోవాలి? అనే అంశాలపై ప్రాక్టికల్ అవగాహన పొందారు. విద్యార్థులు తమ భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలు చేయాలనే ఆలోచనలతో ఉన్నప్పుడు, అవి ఇతరులు అనధికారికంగా వాడుకోకుండా ఎలా సంరక్షించుకోవాలి? అనే దానిపై స్పష్టత పొందారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎంసీఏ విభాగం, విద్యార్థులకు ఉపయోగకరమైన కార్యక్రమాలను మరింత ప్రోత్సహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు తెలిపారు. విద్యార్థులకు ఈ అంశంపై ఇంకా ఎక్కువ అవగాహన కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం

# కడపలోనే కొనసాగించాలి

- సిఐటియు డిమాండ్




**కోసిగి.ఫిబ్రవరి25 (నవభూమి)** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించడాన్ని నిరసిస్తూ సిఐటియు కోసిగి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కోసిగి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ 2006లో అనంత గ్రామీణ బ్యాంకు పినాకిని గ్రామీణ బ్యాంకు రాయలసీమ గ్రామీణ బ్యాంకులో విలీనమై ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు గా ఏర్పడి పనిచేస్తున్నదనో ఇలా అన్నిటిలోనూ మంచి ఫలితాలను సాధించిందని, రాష్ట్రంలో గ్రామీణ బ్యాంకుల మొత్తం వ్యాపారంలో 43% వ్యాపారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కలిగి ఉన్నదన్నారు. అంతేకాకుండా ఇతర గ్రామీణ బ్యాంకుల కంటే ఎక్కువ కస్టమర్లు కలిగిన బ్యాంకుగా ఎక్కువ బ్రాంచ్ లు కలిగిన బ్యాంకుగా ఎక్కువ మంది సిబ్బంది కలిగిన బ్యాంకుగా ఎక్కువ ఏటీఎంలు కలిగిన బ్యాంకుగా సొంత భవనాలకు కలిగిన బ్యాంకుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఉన్నదని అన్నారు. ఇటువంటి బ్యాంక్ ప్రధాన కార్యాలయం అమరావతికి తరలించడం భావ్యం కాదఅని ఆయన అన్నారు .వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ జిల్లాలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఉండడం ఎంతో అవసరమని కావున ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వీరేష్ హనుమంతు గోపాల్ చిన్నన్న నూర్ భాషా రామాంజనేయులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనవసరపు నీటి తాకిడికి

# పంటలను నష్టపోతున్న రైతులు



**మాడుగుల ఫిబ్రవరి 25 నవభూమి** : మండలం లోని తారక రామ రిజర్వాయర్ నుంచి ఆ అనవసరంగా నీటిని విడుదల చేయడం మినుమ,పెసర , నువ్వులు పంటలను నష్ట పోతున్నట్లు రైతులు మొర పెట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం అధ్యక్షుడు భీముని జగన్నాథరావు మాట్లాడుతూ అనవసర సమయం లో నీటిని విడుదల చేయడం ద్వారా రైతులు పంటలను నష్టపోతునట్లు చెప్పారు. కానీ పంటలకు నీటి అవసరం ఉన్నప్పుడు నీటిని విడుదల చెయ్యమంటే స్పందించని అధికారులు ఏదో ఒక సాకు చెబుతారని అన్నారు. కానీ మినుమ , పెసర నువ్వులు ఉన్న సమయం లో నీటిని విడుదల చేసి రైతులకు నష్టం చేకూరుస్తారని మండిపడ్డారు. కావున అనవసరమైన సమయం లో నీటిని విడుదల చేయవద్దని , అవసరమైన సమయం లో నీటిని విడుదల చేయాలి అని కోరారు.

## నేడు ఎమ్.కోడూరు గ్రామంలో శివ పార్వతుల కళ్యాణం



మాడుగుల ఫిబ్రవరి 25 నవభూమి : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న శివాలయం లో మహ శివరాత్రి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చింతా వెంకట నారాయణ మూర్తి మంగళవారం తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయం లో తెల్లవారుజాము నుంచే పార్వతి పరమేశ్వరు లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కావున భక్తులు శివపార్వతులను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.అలాగే రాత్రి కి ఆలయం లో రుద్రాభిషేకాలు నిరహిస్తామని , భక్తులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అమృత్ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అనంతపురం, ఫిబ్రవరి 25 : నవభూమి జిల్లాలో అమృత్ 1.0 %డ% 2.0 పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి అడ్వైజరీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం, గుంతకల్లు, తాడిపత్రి, తదితర మున్సిపాలిటీలలో అమృత్ 1.0 %డ% 2.0 కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పూర్తిపై క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పని చేయాలని, ఆయా ప్రాజెక్ట్ లను గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తేనే ఇంజనీరింగ్ అధికారులకు విలువ ఉంటుందన్నారు. పూర్తి అయ్యే దశలో ఉన్న వాటిని పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. మరోసారి నిర్వహించే అమృత్ సమావేశానికి మున్సిపల్ స్థాయి ఇంజనీరింగ్ అధికారులు కూడా హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి పల్లవి, మున్సిపల్ ఈఈలు రాధాకృష్ణ, షాకిల్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ విజయంపై చిన్నారుల హర్షం



దెందులూరు. ఫిబ్రవరి 25 ఛాంపియన్స్ పోరులో పాకిస్తాన్ జట్టుపై టీమిండియా జట్టు ఘన విజయం సాధించడం పట్ల మంగళవారం దెందులూరు లో హై స్కూల్ ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు తమ పట్టరాని సంతోషాన్ని చాటుకున్నారు. క్రికెట్ మాంత్రికుడు వారి ఆరాధ్య దైవం లెజెండ్ క్రికెటర్ టీం ఇండియానుగెలిపించిన విరాట్ కోహ్లీ చిత్రపటాలను ప్రదర్శించారు స్వీట్లు పంచారు.

### మున్సిపల్ కార్మికుని కుటుంబానికి

# అండగా ఎమ్మెల్యే దగ్గుపాటి

- ఎమ్మెల్యే ఆదేశాలతో కార్మికుని కుటుంబానికి టీడీపీ నేతల పరామర్శ
- అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన టీడీపీ నాయకులు
- కార్మికుని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం
- అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుడు సూర్యనారాయణ



అనంతపురం ఫిబ్రవరి 25 నవభూమి అనంతపురం నగరపాలకసంస్థలో పని చేస్తున్న కార్మికుడు సూర్యనారాయణ మృతిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సంతాపం వ్యక్తం చేశారు. గత నాలుగు రోజులుగా అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న సూర్యనారాయణ మంగళవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి తాను అసెంబ్లీ సమావేశాల్లో ఉండటంతో కార్మికుని కుటుంబాన్ని పరామర్శించాలని టీడీపీ నాయకులను ఆదేశించారు. టీడీపీ సీనియర్ నాయకుడు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సుందర్, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టిడిపి నాయకుడు దరూర్ ఓబుల్ నాయుడు ఇతర నాయకులు ప్రభుత్వాసుపత్రికి వెళ్లి మార్చురీలో ఉన్న సూర్యనారాయణ మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కార్మికునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారని ప్రస్తుతం కుమార్తె బీటెక్ కంప్లీట్ పూర్తి చేసుకోగా కుమారుడు ఇంటర్ చదువుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కుటుంబం పెద్ద చనిపోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యేకి వివరించారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ మున్సిపల్ ఆరోగ్య అధికారి, కమిషనర్లతో మాట్లాడారు. సూర్యనారాయణ ఉద్యోగం ఆయన భార్యకు ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో టీడీపీ నాయకులు సూర్యనారాయణ అంత్యక్రియలకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్ లో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.3

# 60 లక్షలతో ఉడాయించాడు

- సనత్ కుమార్‌పై ఫిర్యాదు
- గ్యాంగ్ టాక్‌లో పోలీస్ కేసు
- సిక్కిం రాజధానిలో వ్యవహారం

అనంతపురం, ఫిబ్రవరి 25 నవభూమి అనంతపురం నగరానికి చెందిన సనత్ కుమార్ అనే వ్యక్తి పై సిక్కిం రాష్ట్రంలో కేసు నమోదు అయింది. 60 లక్షల రూపాయలు తీసుకొని ఉడాయించినట్లు బాధితులు సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్ టాక్ లోని రాణిపూల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కుంచాపు సాంబశివుడు, మలే రామారావు, మడుపూరు శ్రీహరి, కాళస ముద్రం సనత్ కుమార్ తో కలిసి టూరిస్ట్ ప్యాకేజీ ద్వారా ఫిబ్రవరి 21వ తేదీన 237 మంది వివిధ హోటళ్లలో బస చేసేందుకు 03 రాత్రులు 04 రోజులు ప్యాకేజీని బుక్ చేసుకున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు. లోయ, స్టెర్లింగ్ గాంగ్టక్ ఆరెంజ్ గ్రామ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. టూరిస్ట్ ప్యాకేజీలో భాగంగా, హైదరాబాద్, బెంగుళూరు, త్రివేంద్రం నుండి బాగ్డోగ్రాకు విమాన టిక్కెట్లను కొనుగోలు చేశారు. ఇందుకోసం సుమారు 60 లక్షల రూపాయలు ఖర్చు చేశామన్నారు.గ్యాంగ్‌టక్ చేరుకోగానే అతిథులు మాకు విమాన టిక్కెట్ల మొత్తం రూ. ఫిబ్రవరి 21న సుమారు 60 లక్షలు చెల్లించినట్లు బాధితులు పేర్కొన్నారు. అయితే, మరుసటి రోజు మా భాగస్వాములలో ఒకరైన కాలసముద్రం సనత్ కుమార్ (4) డబ్బుతో తీసుకొని కనిపించకుండా పోయాడని మిగిలిన ముగ్గురు ఫిర్యాదు చేశారు. అతని కోసం గాలించినప్పటికీ ప్రయోజనం లేక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. సనత్ కుమార్ ను గాలించి పట్టుకొని తమకు రావలసిన సొమ్మును అప్పగించాలని పోలీసులను కోరారు. దీనికి సంబంధించిన ఆధార్ కార్డులు, సిసి ఫుటేజ్




అన్ని వివరాలను పోలీసులకు ఇచ్చామని తెలిపారు. దీనిపై రాణిపూల్ పోలీసులు క్రైమ్ డైరీలో ఫిర్యాదులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### ఉత్తమ చేతిరాత నిపుణుడి

# మల్లేశ్వరరెడ్డికి ఘనసన్మానం

కాశినాయన ఫిబ్రవరి 25 (నవభూమి) తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కూకట్ పల్లి భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్టు భవన్లో మంగళ వారం జరిగిన రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన చేతిరాతలో అత్యున్నత ప్రతిభ కనబరచిన,కడప, ప్రకాశం జిల్లాల పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు అవార్డులను అందజేసి,మల్లేశ్వర రెడ్డిని ఉత్తమ చేతిరాత నిపుణుడిగా ఎన్నుకొని గౌరవంగా మెమెంటో అందజేసి శాలువాతోసత్కరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర చేతిరాత అసోసియేషన్ ప్రెసిడెంట్ యం.డి. మీరాజ్ అహమ్మద్, పొందర్ సంజయ్, కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావ్ లు మరియు విద్యా వేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.



## విద్యార్థులకు పదో తరగతి చాలా ముఖ్యమైనది

### చల్ల చింతలపూడి హై స్కూల్ హెచ్ఎం జి ప్రభాకర్








**దెందులూరు ఫిబ్రవరి 25** మనిషి ఎదుగుదలకు అభివృద్ధి సంక్షేమానికి పదో తరగతి అత్యంత కీలకమని విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదల ప్రణాళికతో బాగా చదివి అభివృద్ధి చెందాలని దెందులూరు జిల్లా పరిషత్ సంస్కృత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ప్రభాకర్ అన్నారు. బుధవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి లోని జిల్లా పరిషత్ సంస్కృత ఉన్నత పాఠశాల ఆవరణలో పదో తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ అత్యంత వైభవంగా కనుల పండుగ జరిగింది. ముఖ్య అతిథులుగా గ్రామం మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు. మండలం పార్టీ కార్యదర్శి మాజీ వైస్ ఎంపీపీ నాగన్న బోయిన సత్యనారాయణ. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్. టిడిపి సీనియర్ నాయకులు మోదుగుముడి రాంబాబు. జిల్లా పరిషత్తు సంస్కృత ఉన్నత పాఠశాల విద్య కమిటీ చైర్మన్ యర్రంశెట్టి నాగరాజు తదితరుల ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గారావు .శీను. ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

## పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించండి : ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం నవభూమి** :రావులపాలెం గ్రామం మార్కెట్ ఏరియా మరియు కొత్త కాలనీలో జరిగిన ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీ కుమార్,నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు,బండారు సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి ఎమ్మెల్యే అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కేవీ సత్యనారాయణ రెడ్డి,చిలువూరి సతీష్ రాజు,గుత్తుల పట్టాభి రామారావు,పాలూరి సత్యానందం,మాసబత్తుల ఆనందరావు,కోట రమణి దుర్గ, అంబటి కిషోర్,సాధనల శ్రీను,కోట వెంకటేశ్వరరావు,పడాల బుల్లి కొండారెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగిన రోడ్డు..ఆగని ప్రమాదాలు

- నిర్లక్ష్యం వైఖరిని అవలంబిస్తున్న అధికార యంత్రాంగం
- వారానికొక వాహనం బోల్తా పడడం
- వాహనాలకు లక్షల్లో రిపేర్లు
- గాయాలతో బయటపడు తున్న ప్రయాణికులు








**కుకునూరు (నవభూమి) విలేఖరి ఫిబ్రవరి 25 :-** కుక్కునూరు: కుక్కునూరు ప్రధాన రోడ్డు పై ప్రయాణం వాహనదారులకు నరకంగా మారింది.ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుంది.వారానికొక ప్రమాదం జరగడంతో వాహనదారులకు ఆ రోడ్డు గండంగా మారింది.తరుచూ ప్రమాదాలు జరుగడంతో వాహనాలకు భారీగా నష్టం వాటిల్లుతుంది.ఇటీవల రెండు కార్లు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే..అది మరువకముందే ట్రాక్టర్లు ప్రమాదాలు తరచూ జరుగుతున్నది.కాగా ప్రమాదం నుంచి పలువురు గాయాలతో బయటపడుతున్నారు.రెండు నెలల నుంచి రోడ్డు పనులు పడకేయడంతో అటు వాహనదారులు ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.దుమ్ము ధూళితో పలువురు రోగాల బారిన పడుతున్నారు. రహదారి నిర్మాణం కోసం తవ్వి వదిలేయడం వల్ల మెటల్ తేలి తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. నిత్యం వివిధ పనుల నిమిత్తం వెళ్ళేవారు రోడ్డుపై లేచి వస్తున్న దుమ్ముతో శ్వాస కోశ వ్యాధుల బారిన పడుతున్నారు. కాగా రోడ్డు పనులు తక్షణమే చేపట్టాలని మంగళవారం సీపీఐ పార్టీ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి,జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య,కూరాకుల. బాబూరావు డిమాండ్ చేశారు. రహదారి నిర్మాణ పనులను అర్ధాంతరంగా వదిలేయడంతో ప్రయాణం అంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని,నిత్యం ప్రమాదాలతో వాహనదారులు గాయాల పాలవుతున్న అధికారులు దృష్టి సారించకపోవడం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని సీపీఐ పార్టీ శ్రేణులు దుయ్యబట్టారు.కాగా కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనులు తక్షణమే చేపట్టకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని సీపీఐ కుక్కునూరు మండల సమితి శ్రేణులు హెచ్చరించారు.

### అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ కాలేజీ

# 25వ వార్షికోత్సవం

- అంగరంగ వైభవంగా కనులు పండుగగా 25వ వార్షికోత్సవం

**దెందులూరు ఫిబ్రవరి 25** రాష్ట్రంలోనే వైద్యరంగంలో అత్యంత అడ్వాన్స్ టెక్నాలజీ తో వైద్య రంగంలోనే అనేక నూతన రికార్డులను సృష్టిస్తూ దూసుకుపోతున్న దెందులూరు నియోజకవర్గం పరిధిలోని అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ కాలేజీ 25వ వార్షికోత్సవాన్ని మంగళవారం మల్కాపురం పాలగుడెం పరిధిలోని ఆశ్రమం ఆసుపత్రి కాలేజీ ఆవరణలో అల్లూరి సీతారామరాజు మెడికల్ సైన్స్ అకాడమీ సంస్థల చైర్మన్ గోకరాజు గంగరాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా 25వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు.అల్లూరి సీతారామరాజు సైన్స్ అండ్ కాలేజీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఆశ్రమ ఆస్పత్రి యాజమాన్యం ఆధ్వర్యంలో 25 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ సైన్సెస్ కాలేజీలో 2019 సంవత్సరానికి చెందిన విద్యార్థులతో పాటు 25 వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ హెల్త్ అండ్ సైన్స్ . ఎన్టీఆర్ యూనివర్సిటీ విజయవాడకు చెందిన వైస్ ఛాన్సర్ డాక్టర్ డీ ఎస్ వి ఎల్ నరసింహం .డైనమిక్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కే హనుమంతరావు . ఆర్ మెడికల్ సూపర్టెండెన్స్ డాక్టర్ కే శాంతయ్య . వైస్ ప్రిన్సిపల్ అకాడమిక్ డాక్టర్ వెంకట వేణుగోపాలరాజు ఆధ్వర్యంలో ఆశ్రమ ఆస్పత్రి సాధించిన విజయాలను కొనియాడారు. ఈ సందర్భంగా సాధించినటువంటి విజయాలపై వ్యవస్థాపక అధ్యక్షులు గోకరాజు గంగరాజు సంతోషం వ్యక్తం చేశారు. ఆశ్రమ మెడికల్ కాలేజీలో విద్యార్థులు సాధించడం సంతోషంగా ఉందని గోకరాజు గంగరాజు సంతోషం వ్యక్తం చేశారు



## నెల్లూరు జిల్లా ప్రజానీకానికి వేమిరెడ్డి దంపతుల మహా శివరాత్రి శుభాకాంక్షలు



**నెల్లూరు,ఫిబ్రవరి 25,(నవభూమి)::**శివం అంటే చైతన్యమని,శివుడు లింగాకారంలో ఉద్భవించిన పవిత్ర దినం మహాశివరాత్రి సందర్భంగా నెల్లూరు జిల్లా ప్రజలుకు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిలు శుభాకాంక్షలు తెలిపారు.అభిషేక ప్రియుడైన శివుడు ఆది దేవుడని కోరిన వరాలిచ్చే భోళా శంకరుడి అనుగ్రహంతో ప్రజల జీవితాలు ఆనందమయం కావాలని ఒక ప్రకటనలో ఆకాంక్షించారు.శివరాత్రి నాడు భక్తి శ్రద్ధలతో జాగరణ చేసి పరమేశ్వరుడిని ఆరాధించాలని కోరారు.ఆలయాలు హర హర మహాదేవ నినాదాలతో మారుమ్రోగాలని పిలుపు నిచ్చారు. శివతత్వం సర్వ మానావాళికి సదా అనుసరణీయమని వేమిరెడ్డి దంపతులు పేర్కొన్నారు.శుభాలు కలిగించే ఆ శంకరుడి అనుగ్రహంతో నెల్లూరు జిల్లా పాడి పంటలతో సుభిక్షంగా వుండాలని ఆకాంక్షించారు.

## ఎఎస్ఆర్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ క్రీడ ప్రాంగణంను..

### పరిశీలించిన అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్

**ఉప్పలగుప్తం (నవభూమి)** మహాశివరాత్రి పర్వదిన ఉత్సవాల సందర్భంగా గొల్లవిల్లిలో ఫిబ్రవరి 26 27 28 మరియు మార్చి 1 జరగనున్న వాలీబాల్ టోర్నమెంట్ కి అత్యధిక సంఖ్యలో ప్రజలు, నాయకులు, క్రీడాకారులు, అభిమానులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారు. ఈ టోర్నమెంట్ కి ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని ప్రశాంత్ కుమార్ అన్నారు.హై స్కూల్ ప్రాంగణమును అమలాపురం రూరల్ సీఐ ప్రశాంత్ కుమార్, ఉప్పలగుప్తం ఎస్సై రాజేష్ ఏ ఎస్ ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ అసోసియేషన్ కలిసి పరిశీలించారు ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, సలహాదారులు అరిగెల వెంకట ముసలయ్య, అసోసియేషన్ ఉపాధ్యక్షులు మద్దింశెట్టి సురేష్, సలాది నాగరాజు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, పీఈటి గొలకోటి ఫణీంద్ర, గుత్తల సుభాష్ చంద్రబోస్, గనిశెట్టి తాతాజీ, సెక్రెటరీ అరిగేల నరేష్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు పత్రిక విలేకరులు పాల్గొన్నారు





## భూముల క్రమబద్ధీకరణకు

# దరఖాస్తు చేసుకోండి

◆ మీసేవ,గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణ:నెల్లూరు జాయింట్ కలెక్టర్ కార్తీక్

**నెల్లూరు,ఫిబ్రవరి 25,(నవభూమి)::**రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో ఇళ్లు నిర్మించుకున్న వారు క్రమబద్ధీకరణ చేసు కోవడానికి ముందుకు రావాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో కోరారు.నిరభ్యంతరకర భూములలో 2019 అక్టోబర్ 10వ తేదీ కంటే ముందు భూమిని ఆక్రమించుకుని ఆర్ సి సి స్లాబ్ తో కానీ,రేకులతోగాని ఇల్లు నిర్మించుకుని నివాసం ఉండేవారు రేగులరెట్కాజ్ చేసుకోడానికి ఆధారాలతో దరఖాస్తు చేసు కోవాలని కోరారు.మీసేవ,గ్రామ, వార్డు సచివాలయం ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గుడిసెలు, తాటాకు పూరి ఇళ్లకు ఇది వర్తించదన్నారు. ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 30 విడుదల చేస్తూ.. తీసుకున్న ఈ నిర్ణయంతో ఎంతోమంది నిరుపేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు.ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులభంగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కిందన్నారు.క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామనీ,ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇళ్ళు నిర్మించు కున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని జెసి పేర్కొన్నారు.క్రమబద్ధీకరణకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని ఆయన వివరించారు. తమ పూర్తి వివరాలను నిర్ధశించిన ధృవీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్ లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆతేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తా మన్నారు.150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువను ఉండి 151 నుండి 300 గజాల లోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలాన్నారు. దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలను, 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వందశాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలన్నారు. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుందన్నారు. 450 గజాలకు మించిన అక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకోవలసి ఉంటుందని తెలిపారు.లే అవుట్ స్థలాలు,కాలువలు,నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్,జోనల్ ప్లాన్లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయబోరన్నారు.లబ్ధిదారులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండకూడదని,నాలుగు చక్రాలు వాహనం ఉండకూడదని కార్తీక్ స్పష్టం చేసారు.గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ.10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా నిర్ణయించగా,నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు.మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు.ఆర్సీసీ రూఫ్/ఆస్బెస్టాస్ రూఫ్తో ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణన లోకి తీసుకుంటామని జె సి వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు,వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.ఇప్పటికే స్వీకరించి,పెండింగులో ఉన్న దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని,రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీ లిస్తారన్నారు.అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని,అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను సబ్కలెక్టర్, ఆర్డీఓకు పంపిస్తారన్నారు. సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టర్కు 30రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చన్నారు.అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను తహసీల్దార్లు ఆ ప్రాంత సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లకు పంపుతారని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కార్తీక్ కోరారు.

## దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా వైద్య శిబిరం

◆ వైద్య శిబిరానికి విశేష స్పందన ◆ 200 మందికి పైగా వైద్య పరీక్షలు ◆ దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్



**ఒంగోలు, ఫిబ్రవరి 25 (నవ భూమి)** కుటుంబంలో అత్యంత కీలకపాత్ర పోషించే మహిళల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరక్టర్, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ చెప్పారు. దోస్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇస్లాం పేటలోని కమ్యూనిటీ హాలులో ఆస్టర్ రమేష్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళా వైద్య నిపుణులతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు, గుండె జబ్బుల పరీక్షలు చేసీ ఉచితంగా మందులను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు కూడా ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగిన శ్రద్ధ చూపెట్టాలని సూచించారు. మహిళలు, పిల్లలలో అధికంగా రక్తహీనత కనిపిస్తుందని, ఇది ఆందోళన కలిగిస్తుందని చెప్పారు. కోవిడ్ తరువాత పరిస్థితులు మారాయని, వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బులు వస్తున్నాయని చెప్పారు. తరచుగా వైద్యులను సంప్రదించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం అన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు స్నేహ ప్రియ, చిన్న పిల్లల వైద్య నిపుణులు దీప్తి నల్లూరి, ఎముకలు కీళ్ళ వ్యాధుల నిపుణులు వెంకట రవీంద్రా రెడ్డి, శ్వాసకోశ వ్యాధుల నిపుణులు జహంగీర్ సుల్తాన్, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు కార్తిక్ కామని వైద్య సేవలు అందించగా సూర్యశ్రీ ట్రస్ట్ నిర్వాహకులు సర్దార్,







సిపిఐ నాయకులు ఎం ఏ సాలార్, ఎస్డి సర్దార్, కమ్యూనిటీ హాలు సభ్యులు అబ్దుల్ రౌఫ్, మారెళ్ల సుబ్బారావు, ఎన్. శ్రీనివాస రావు, ఖాదర్ బాష, రఫీ, షేక్ కరీముల్లా, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను నిలుదోపిడీ చేస్తున్న మీసేవా నిర్వాహకులు

### ఒక్కో సర్టిఫికెట్ కు ఒక్కో రేటు ఫిక్స్ చేసిన వైనం
### అమాయక ప్రజల నుండి డబ్బులు దండుకుని
### పోగు చేసుకున్న నిర్వాహకులు
### స్పందించని అధికారులు





**కౌతాళం, ఫిబ్రవరి25(నవభూమి):** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు బీసీ కార్పొరేషన్ రుణాలను మంజూరు చేసింది. మంత్రాలయం నియోజకవర్గనికి 3.7 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ బీసీ కార్పొరేషన్ కు కౌతాళం మండలం నుండి దాదాపు 533 మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే ఇదే అదునుగా భావించిన మీసేవ యాజమాన్యం రెచ్చి పోయారు. నిరుద్యోగుల అవసరాలను ఆసరా చేసుకుని మీసేవ సర్వీసుల నిర్వాహకులు దరఖాస్తు పేరుతో అందిన కాటికి దోచుకుంటున్నారు. క్యాస్ట్ సర్టిఫికెట్ , ఇన్ కమ్ సర్టిఫికెట్ , పాన్ కార్డ్ తదితర సర్టిఫికెట్ , లేబర్ సర్టిఫికెట్ ఏ పని కావాలన్నా ఒక్కోదానికి ఒక్కో రేటు ఫిక్స్ చేసి, అమాయక ప్రజల నుండి డబ్బులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించిన ధరకు ఇవ్వకుండా అధిక వసూళ్లకు పాల్పడుతున్నారు. ఆధార్ కార్డుకు 300 రూపాయలు , ఉద్యం సర్టిఫికెట్ కు 300 రూపాయలు , లేబర్ సర్టిఫికెట్ కు 300 రూపాయలు , ఇన్ కమ్, క్యాష్ సర్టిఫికెట్లకు 500 రూపాయలు అలా ఒక్కోడానికి ఒక్కో రేటు కట్టి లక్షల డబ్బులు పోగొ చూసుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆయా ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుదే

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల - నవభూమి:** ప్రభుత్వ భూములు, ఆస్తులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులపై ఉందని సి సి ఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి తెలిపారు. రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సి సి ఎల్ ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ప్రభుత్వ భూములన్నిటిని పూర్తిస్థాయిలో గుర్తించడానికి రీ సర్వే చేయాలని జయలక్ష్మి ఆదేశించారు. రీ సర్వే చేస్తున్న సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవిన్యూ సదస్సుల్లో నమోదైన దరఖాస్తుల పరిష్కారంలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో నిలిచిందన్నారు. కేవలం 4.93% దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. అందరికీ గృహాలు కార్యక్రమాన్ని కలెక్టర్లు సమర్ధంగా చేపట్టాలని ఆమె సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై నమోదయ్యే అర్జీలను పున పరిశీలన చేయాలన్నారు. భూముల రీ సర్వే, తదితర రెవెన్యూ అంశాలపై కలెక్టర్లతో ఆమె చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పాల్గొన్నారు.



# జలవనరులను భద్రంగా నిల్వ చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి

**బాపట్ల - నవభూమి:** వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా అధికారులు జలవనరులను భద్రంగా నిల్వ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జల వనరుల సంరక్షణ, సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని తాగునీటి చెరువులన్నింటిని నూరు శాతం నింపాలన్నారు. ప్రస్తుతం విడుదలయ్యే తాగు, సాగు నీటిని చెరువులలో భద్రపరుచుకోవాలన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా కాల్వల ద్వారా వస్తున్న నీటి విడుదల గడువు ఈనెల మార్చి 15వ తేదీతో ముగియనుందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 సి పి డబ్ల్యు ఎస్ చెరువులు, 175 గ్రామాలలో ఉన్న పి డబ్ల్యు ఎస్ చెరువులన్నిటిని నూరు శాతం నింపాలన్నారు. అలాగే మున్సిపాలిటీల పరిధిలోని చెరువులను నీటితో నింపాలన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసే నీరు మార్చి 31వ తేదీతో నిలిచిపోతుందన్నారు. శ్రీశైలం డ్యాంలో నీటి మట్టం తక్కువగా ఉండడంతో జల వనరుల శాఖ ఉన్నతాధికారులు ఈ నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. జల వనరులను భద్రపరుచుకుంటేనే వేసవిలో తాగునీటిని ప్రజలకు అందించగలమన్నారు. నీరు వృధా చేయకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సరఫరాలో సమస్యలు ఉత్పన్నం గాకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు పనిచేయాలని ఆదేశించారు. తాగునీటి చెరువులన్నీ నిండే వరకు సాగు భూములకు నీటిని తరలించరాదన్నారు. జలాలను అక్రమంగా తరలించరాదని, అలాంటి నీటి చౌర్యాలకు ఎవరైనా పాల్పడితే అడ్డుకోవాలన్నారు. నీటి అక్రమ తరాలింపులను అధికారులు అరికట్టాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, కృష్ణా పశ్చిమ డెల్టా, ఎన్నెస్పీ, ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ఛాంబర్‌లో మానవ వనరుల అబివృద్ధి , ఐటి,ఎలక్ట్రానిక్స్

### కమ్యునికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ కలిసిన బద్వేల్ టిడిపి నాయకులు చెరుకూరి రవికుమార్ నాయుడు

**కాశినాయన ఫిబ్రవరి 25 (నవభూమి)** సచివాలయం ఛాంబర్ లో మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బద్వేల్ నియోజకవర్గంలో కార్యకర్తల పరిస్థితిని నారా లోకేష్ గారి దృష్టికి తీసుకువెళ్ళారు. అలానే బద్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా చాల చోట్ల ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్, డిగ్రీ కళాశాల శిధిలావస్థలో ఉన్నాయని, వాటికి త్వరితగతిన నిధులు కేటాయించి, కొత్త భవనాలు మంజూరు చెయ్యాలని లోకేష్ గారికి వినతి పత్రం సమర్పించారు. లోకేష్ గారు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే వీటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం పట్ల చెరుకూరి. రవి కుమార్ నాయుడు గారు హర్షం వ్యక్తం చేశారు.



# కలుషిత ఆహారంతో అనారోగ్యానికి గురైన విద్యార్థులు



**అమలాపురం ఫిబ్రవరి 25. నవ భూమి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం శివారుచల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జగ్గరాజుపేట ప్రభుత్వ పాటశాల లో చదువుతున్న విద్యార్థులు మంగళవారం కలుషిత ఆహారం తిని అనారోగ్యానికి గురయ్యారు. వెంటనే వీరిని అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారంతా అక్కడ చికిత్స పొందుతున్నారు. అస్వస్థకు గురైన విద్యార్థుల తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు వెంటనే ఆసుపత్రికెళ్లి విద్యార్థుల పరిస్థితులను వైద్యులు ను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యాధికారులను కోరారు. కలుషిత ఆహారం నకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొలమూ లమూరు మోహన్ బాబు డిమాండ్ చేశారు.

# ఫ్లోర్ లీడర్‌కు ప్రతిపక్షనేతకు తేడా తెలియని జగన్: సోమిరెడ్డి

**అమరావతి-నవభూమి:** వైసీపీ ఎమ్మెల్యేలకు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై గొంతు వినిపించాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శాసనసభలో సవాల్ విసిరారు. మంగళవారం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సోమిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును కాదని ప్రతిపక్ష నాయకుడి హోదా కావాలంటున్నాడు. చంద్రబాబు ఎంత సమయం మాట్లాడితే.. తానూ అంత సమయం మాట్లాడాలని జగన్ డిమాండ్ చేస్తుండటంలో అర్థం లేదు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ శాసనసభలో .. చంద్రబాబు వైపు వేలెత్తి చూపిస్తూ 'మీ దగ్గర నుంచి ఐదారుగురు సభ్యులను లాగేస్తే ప్రతిపక్ష హోదా కూడా ఉండదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కేవలం 11 మంది ఎమ్మెల్యేలున్న వైసీపీకి ప్రతిపక్ష హోదా కావాలని అడగడంలో అర్థముందా? వారు అసెంబ్లీకి రాకపోతే ఆ 11 నియోజకవర్గాల ప్రజల తరపున అసెంబ్లీలో ఎవరు మాట్లాడతారు? అని నిలదీశారు.'జగన్ అసెంబ్లీకి వస్తారా?.. వస్తే కూటమి ఎమ్మెల్యేలు ఏవిధంగా ప్రవర్తిస్తారో చూద్దామని రాష్ట్ర ప్రజలంతా ఆసక్తితో చూస్తున్నారన్నారు.

# ఆ దారిలో ప్రయాణం నరకం

## సులేకేరి నుంచి హాల్వి వరకు పాడైపోయిన రోడ్డు

## కొత్త రోడ్డు వేయాలని ప్రనా సంఘాల నాయకుల డిమాండ్



**కౌతాళం, ఫిబ్రవరి25(నవభూమి):** కౌతాళం మండలంలో మారుమూల ప్రాంతాలకు వెళ్లే రహదారులన్నీ అధ్వానంగా మారాయి . సులేకేరి నుంచి హాల్వి ఈ రోడ్లలో ప్రయాణించాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. ఆ రహదారిలో ప్రయాణం నరకప్రాయమని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆ రోడ్డును సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కే మల్లయ్య మండల నాయకులు ఉలిగయ్య, సోమేశ ,ఈరన్న తదితరులు సులేకేరి నుంచి హా ల్వివరకు రోడ్డును పరిశీలించారు. కూటమి ప్రభుత్వం పదేపదే రోడ్లన్నీ సంక్రాంతి పండుగలోపు ఏ రోడ్డు కూడా గుంతలు లేకుండా చూసుకుంటామని ప్రగల్బాలు పలికారని, మండలంలో రోడ్లన్నీ అధ్వానంగా తయారైనాయన్నారు. సులెకేరి నుంచి హాల్వి కి 8 కిలోమీటర్లు ప్రయాణించాలంటే ప్రమాదాలను కొని తెచ్చుకోవడం అని వాపోయారు. ఈ రోడ్డు గుండా పెద్దపెద్ద ఇసుక టిప్పర్లు తిరగడం వల్ల మొత్తం రోడ్డంతా దెబ్బతిందని పనికి రాకుండా పోయుందన్నారు. గతంలో కౌతాళం నుంచి సులేకేరి వరకు తారు రోడ్డు వేసి వదిలినారు. ఇదే రోడ్డులో ప్యాచ్ వర్క్ గుంతలు పూడ్చినారని, కానీ సులేకేరి నుంచి హాల్వి వరకు రోడ్డు మొత్తం డ్యామేజ్ అయిపోయి నడవడానికి ఇబ్బందికరంగా మారినది అందుకు కొత్తగా రోడ్డు వేయాలని సిపిఎం పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.అందుకు కూటమి నాయకులు అధికారులు వెంటనే స్పందించి రోడ్డు వేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

# బిసి రుణాల దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు

## అర్హులకే రుణాలను మంజూరు చేస్తాం:ఎంపిడిఒ సుబ్బరాజు

**కౌతాళం, ఫిబ్రవరి25(నవభూమి):** కౌతాళం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం బిసి రుణాల దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలను ఎంపిడిఒ సుబ్బరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి కర్నూలు జిల్లా బిసి సర్వీస్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, క్రింద వివిధ రకాల రుణముల చేసిన దరఖాస్తుదారులు 513 దరఖాస్తు చేసుకున్నారు.అందులో 300 మంది దరఖాస్తుదారులు పాల్గొన్నారు. దరఖాస్తు దారులను అధికారుల సమక్షంలో పరిశీలించారు. కౌతాళం మండలంలోని వివిధ ఎస్బిఐ , కెనరా బ్యాంక్ , ఆంధ్ర గ్రామీణ బ్యాంక్ , యూనియన్ బ్యాంకుల అధికారుల మేనేజర్లు పాల్గొన్నారు. ఎంపీడీవో సుబ్బరాజు అధ్యక్షతన హాజరైన , విస్తరణ అధికారి యోగేశ్వర్ రెడ్డి , ( పీ ఆర్ అండ్ ఆర్డీ ), కార్యాలయపు పరిపాలనా అధికారి సత్తన్న , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అర్హులకే రుణాలను మంజూరు చేస్తామన్నారు. రుణాలను నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# కుందేరు వాగు ఇరువైపులా ఆక్రమణలు తొలగింపుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** కుందేరు వాగు ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో కుందేరు వాగు ఆక్రమణలు తొలగించడానికి తీసుకోవాల్సిన చర్యల పై రెవెన్యూ ,డ్రైనేజ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుందేరువాగు జిల్లాలో బాపట్ల, చీరాల, చిన్నగంజాం, వేటపాలెం మండలాలలో ప్రవహిస్తుందన్నారు. ఆయా మండలాల్లోని కుందేరు వాగు సర్వే పై తాసిల్దార్లను ఆరా తీశారు. కుందేలు వాగు బాపట్ల మండలంలో 97.20 ఎకరాలు, చీరాల మండలంలో 267 ఎకరాలు, చినగంజాం మండలంలో 460 ఎకరాలు, వేటపాలెంలో 650 ఎకరాల విస్తీర్ణంలో ఉందన్నారు. వాగుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించుటకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వాగుకు ఇరువైపులా ఉద్యానవన పంటలు, వ్యవసాయ పంటలు వేసిన వారితో మాట్లాడి వాటిని తొలగించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.వాగుపై కట్టడాలు ఉన్నాయెడల వారికి నోటీసులు ఇచ్చి ఖాళీ చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.కుందేరు వాగులో ఉన్న చెట్ల వేలం పై సంబంధిత డ్రైనేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆరా తీశారు. చెట్ల వేలంను త్వరితగతిన పూర్తి చేసి వాటిని తొలగించాలని ఆయన ఆదేశించారు. వేలం ద్వారా వచ్చిన నిధులను కాలువ మరమ్మత్తులకు ఖర్చు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో కుందేరు వాగు ఆక్రమణల తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, డ్రైనేజ్ శాఖ ఇంజనీర్ మురళి కృష్ణ, బాపట్ల తహసిల్దార్ సలీమా, చీరాల తహసీల్దార్ గోపికృష్ణ, చిన్నగంజాం తాసిల్దార్ ప్రభాకర్ రావు, వేటపాలెం తాసిల్దార్ శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని చర్యలు

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల - నవభూమి :** కృష్ణ, గుంటూరు శాసనమండలి నియోజకవర్గం ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నిక పరిశీలకులు వి కరుణ తెలిపారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణపై కృష్ణా, గుంటూరు నియోజకవర్గంలోని జిల్లా కలెక్టర్లతో ఎన్నికల పరిశీలకులు కరుణ మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. శాసనమండలి ఎన్నికలు సజావుగా జరగడానికి అన్ని చర్యలు తీసుకోవాలని కరుణ సూచించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి హాజరయ్యారు. శాసనమండలి ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఎన్నికల పరిశీలకులకు వివరించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధుల నిర్వహణకు అధికారులు, ఉద్యోగులను నియమించామన్నారు. ఎన్నికల సామాగ్రి అన్ని కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రకాశం జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు

## మల్లన్న దర్శనానికి ఒంగోలు నుండి శ్రీశైలానికి రైలు మార్గం నిర్మించాలి

## షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**ఒంగోలు , ఫిబ్రవరి 25 (నవభూమి)** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహా శివుని అనుగ్రహం , కరుణ,కటాక్షాలు, శుభాశీస్సులు ఎల్లవేళలా మీ ,మీ కుటుంబాలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే శ్రీశైలం మల్లన్న దర్శనానికి జిల్లా కేంద్రం ఒంగోలు నుండి చీమకుర్తి ,పొదిలి, మార్కాపురం, దోర్నాల మీదుగా శ్రీశైలం మల్లన్న దేవస్థానం వరకు రైలు మార్గం నిర్మించాలని తద్వారా దేశంలో ఉన్న కోట్లాదిమంది శివ భక్తులకు మల్లన్ననుదర్శించుకోవడానికి మార్గమవుతుందని అలాగే జిల్లాలోని ప్రముఖ శివాలయా ల అభివృద్ధికి దేవాదాయ శాఖ, టూరిజం శాఖ ఆధ్వర్యంలో టెంపుల్ టూరిజం ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై జిల్లా కు చెందిన మంత్రులు,శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయన కోరారు.

# నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన బడ్జెట్ రూపకల్పన

## నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్

**నెల్లూరు,ఫిబ్రవరి 25,(నవభూమి):**:నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా నూతన బడ్జెట్ ను రూపొందించేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు.నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులతో బడ్జెట్ రూపకల్పన సమావేశాన్ని మేయర్ చాంబర్లో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నగరపాలక సంస్థకు బడ్జెట్ కేటాయింపులో భాగంగా అన్ని విభాగాల అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని తుది మెరుగులు దిద్దుతున్నామని తెలిపారు.నగర వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు నూతన బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పించనున్నామని తెలిపారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నగర పాలక సంస్థ బడ్జెట్ కేటాయింపులు చేపట్టామని, సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధిని చూపేందుకు ప్రణాళికాబద్ధంగా బడ్జెట్ ను రూపొందించనున్నామని మేయర్ ప్రకటించారు.విభాగాల వారీగా రూపొందించిన బడ్జెట్లో నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనులకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ కేటాయింపులు జరపనున్నామని,అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను ప్రతిష్టాత్మకంగా రూపొందించి, అమలు చేస్తామని మేయర్ వెల్లడించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# చికెన్ అందరూ తినండి, అపోహ పడొద్దు

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు





బాపట్ల - నవభూమి : చికెన్ మరియు కోడి గ్రుడ్డు మేళా కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్రదేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, జిల్లా అధికారులు హాజరయ్యారు. చికెన్ తో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను అధికారులు తినడమే గాకుండా అందరూ ధైర్యంగా తినాలని సూచించారు. అపోహలు మాని ఎంతో విలువైన ప్రోటీన్ లు ఉండే చికెన్ తినాలని కలెక్టర్ చెప్పారు. చికెన్ తినడం వల్ల జీబీఎస్ వ్యాధి శోకదని, ఎలాంటి అనారోగ్యం ఉండదన్నారు. అందరికీ ఆదర్శంగా ఉండాలని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అత్యధికమైన వేడిలో ఉడికించడం ద్వారా బ్యాక్టీరియా చనిపోతుందని చెప్పారు. ప్రజలు భయపడవద్దు, అపోహలు మానండని తెలిపారు. అపోహలతో పౌల్ట్రీ వ్యాపారాలకు నష్టం వాటిల్లిందని, అవగాహనతో చికెన్ వినియోగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పౌల్ట్రీ వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని నిలపాలి

### ~లెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల - నవభూమి : మీ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని నిలపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గం శాసనమండలి ఎన్నికలపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఏర్పాట్లను ఆయన వివరించారు. కృష్ణ, గుంటూరు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 12 మండలాలలో ఎన్నికలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. బాపట్ల జిల్లాలో ఈనెల 27వ తేదీన జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 12 ప్రాంతాలలో 34 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో 24,493 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారన్నారు. వారంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటన జరగకుండా జిల్లా ఎస్పీ తుషార్ డూడి సమర్థంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారని వివరించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ నిఘా ఉంచారని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధంగా ఉంచామన్నారు. బాపట్ల, రేపల్లె రెవెన్యూ డివిజన్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు పంపుతామన్నారు. 100 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని చెప్పారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ఎన్నికల విధులలో ఉండే ఉద్యోగులందరికీ రెండు దశలలో శిక్షణలు ఇచ్చామన్నారు. డిఆర్ఓ, ఆర్డీవోలు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఓటర్లు స్వేచ్ఛగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చండి

◆ అసెంబ్లీలో గళంవిప్పిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



నెల్లూరు,ఫిబ్రవరి 25,(నవభూమి)::గుంటూరు జిల్లా అమరావతి శాసనమండలి సమావేశాల్లో ప్రభుత్వ విధానాలు,విద్యారంగ సమస్యలపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో సహ 5మంది మంత్రులు,10 మంది ఎమ్మెల్సీలతో శాసనమండలిలో నువ్వా నేనా అంటూ.. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పోరాడారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శాసనమండలిలో మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగంలో అంకెల గారడి మాత్రమే ఉందని పేర్కొన్నారు.2047 సంవత్సరంలో సాధిస్తామని ఊహించి డేటాను గవర్నర్ తో చెప్పించడం అనేది హాస్యాస్పదమన్నారు.23 సంవత్సరాల పాటు ప్రతి ఏటా తలసరి ఆదాయాన్ని,రాష్ట్ర సంపద నూ 15% శాతం పెంచుతామని ప్రభుత్వం పేర్కొనడం.. సాధ్యం కానీ అంశమన్నారు.గవర్నర్ ప్రసంగంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల.. ఊసే లేక పోవడం ప్రజలను మోసం చేయడమేనన్నారు.ఉద్యోగులకు ఇచ్చిన హామీల్లో పి ఆర్ సి అమలు,సిపిఎస్,జిపిఎస్ కంటే మంచి పెన్షన్ స్కీమ్ తీసుకొస్తామని చెప్పిన హామీలన్నింటినీ ప్రభుత్వం గాలికోదిలేసిందని దుయ్యబట్టారు.ఇక గత ప్రభుత్వం తీసుకొచ్చిన నాడు నేడు పనులపట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ.. అన్ని పనులు చేస్తున్నామని చెబుతూ ..ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్న.. మెగా డీఎస్సీ పై ప్రభుత్వం కాలయాపన చేసి.. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లుతుందని మండిపడ్డారు.కేవలం నెల రోజుల్లోనే పూర్తి చేయాల్సిన డీఎస్సీని 9 నెలలుగా జాప్యం చేస్తున్నారని,దీని వలన 5 లక్షల మంది నిరుద్యోగులు రోడ్డు మీద నిలబడ్డారని మండిపడ్డారు.దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం బాధ్యతలు తీసుకున్న రెండు నెలల్లో 17 మంది వైస్ ఛాన్సలర్లను బెదిరించి రాజీనామాలు చేయించడం సిగ్గుచేటు అన్నారు.వైస్ ఛాన్సలర్లను భయపెట్టి,బెదిరించి వారిచేత రాజీనామాలు చేయించారని ఆరోపించారు.దీని వెనక కుట్ర దాగి ఉందని,అందుకు సంబంధించిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని పేర్కొన్నారు.వైస్ ఛాన్స్ లర్ల రాజీనామాలపై న్యాయ విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలని మంత్రి నారా లోకేష్ ను డిమాండ్ చేశారు.

# మహాశివరాత్రి, శివోహం



సిరిసిల్ల ప్రతినిధి-నవభూమి:- మహాశివరాత్రి పండుగను జరుపుకోవడానికి జిల్లాలోని భక్తులు సిద్ధమయ్యారు. అర్ధరాత్రివేళను శివలింగోద్భవ కాలమని శాస్త్రం చెబుతుంది. బుధవారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా శైవక్షేత్రాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం వేడుకలు ప్రారంభం అయ్యాయి. దేవాలయాల వద్ద క్యూలైన్లు, చలువ పందిళ్లు వేశారు. దేవాలయాల వద్ద జాగరణ చేసే భక్తుల కోసం సాంస్కృతిక ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో అన్ని పండుగలు పగలు జరుపుకుంటారు. రాత్రి సమయాల్లో జరుపుకునే ముఖ్య పండుగల్లో దీపావళి, ఆ తర్వాత శివరాత్రి మాత్రమే. శివరాత్రి రోజున ప్రతి శివభక్తుని హృదయంలో శివనామం ప్రతిధ్వనిస్తుంది. శివరాత్రి పర్వదినాల్లో శివదీక్షాపరుల భక్తి ప్రవాహం పరవళ్లు తొక్కుతుంది. శైవ క్షేత్రంలో ఒక రోజు ఉపవాసం ఉంటే ముక్తి కలుగుతుందని చెబుతారు. శివరాత్రి జాగరణ మానవ జీవితాలను కష్టాల నుంచి పరిహారం చేసి ముక్తిదాతగా వరాలను కురిపిస్తుందనే నమ్మకం ఉండడంతోనే శివరాత్రిని అతి పవిత్రంగా జరుపుకుంటారు.

**గోగుపువ్వే శివరాత్రికి శ్రేష్ఠం**

భోళాశంకరుడికి అత్యంత ప్రీతికరమైన పర్వదినం మహాశివరాత్రి. శివ భక్తులు ఉపవాస దీక్షతో శివున్ని కొలిచే క్రమంలో తెలంగాణలో ప్రధానంగా గోగుపువ్వు లేకుండా గండదీపం ముట్టించరు. మహాశివరాత్రి రోజు పగలంతా ఉపవాసం ఉండడంతో పాటు రాత్రి వేళ శివాభిషేకాలను, పూజలు చేయడంతో పాటు జాగరణ చేస్తారు. నాలుగు రకాలైన అభిషేకాలతో శివున్ని పూజిస్తారు. మొదటి జాములో శివున్ని పాలతో అభిషేకించి, పద్మాలతో పూజ జరిపిస్తారు. రెండో జాములో పెరుగు, తులసీ దళాలతో, మూడో జాములో నెయ్యితో, మారేడు దళంతో, నాలుగో జాములో తేనెతో, పాలశపుష్పములతో పూజిస్తారు. అయితే శివున్ని పూజించే వారు సకల సౌఖ్యాలతో పుణ్య ఫలాలను పొందుతారని నమ్మకం. ఇందులో శివుడు తనను పూజించే భక్తులు సువాసన వెదజల్లని పాలశ పుష్పాలనే కోరాడని, భక్తులు శివరాత్రి పర్వదినాల్లో లభించే తొలి పుష్పాల్లో కేవలం సువాసన వెదజల్లని మోదుగుపూలు (గోగుపూలు) గుర్తించి శివునికి పూజించారని పండితులు చెబుతున్నారు. తెలంగాణలో పాలశపుష్పాలుగా గోగుపూలనే భక్తులు గండదీపం చుట్టూ ఉంచి ప్రత్యేక పూజలు జరుపుతారు.

అర్ధరాత్రి దాటాక లింగోద్భవ దర్శనం..

ప్రతి శివాలయంలో శివరాత్రిని అతి పవిత్రంగా భక్తి తన్మయత్వంలో జరుపుకుంటారు. శివరాత్రి రోజు స్వామి లింగోద్భవుడై భక్తులను అనుగ్రహిస్తాడని విశ్వాసం. జిల్లాలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి క్షేత్రంతో పాటు జిల్లా కేంద్రంలోని శివాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉపవాస దీక్షలో ఉండే భక్తులు శివాలయాలను సందర్శించి స్వామివారికి పూజలు చేయనున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 4 గంటల నుంచి నిత్య పూజ కార్యక్రమాలతో పాటు ఉదయం 5 గంటలకు శ్రీ విఘ్నేశ్వర పూజ, ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిరంతర జలాభిషేకం, సాయంత్రం 6 గంటలకు అఖండ దీపారాధన, రాత్రి 12 గంటలకు లింగోద్భవం, రుద్రాభిషేకం, బిల్వార్చన పూజలు నిర్వహించనున్నారు. గురువారం శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలో శివాలయం, శ్రీ విశ్వనాథ స్వామి దేవస్థానంతోపాటు ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ఇల్లంతకుంట, తంగళ్లపల్లి ముస్తాబాద్, వీర్నపల్లి, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి మండలాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, వేడుకలకు ఏర్పాట్లు చేశారు